క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



పిట్లం(జుక్కల్): సైబర్ నేరాలపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని పోలీసులు వివరించారు. మండల కేంద్రం అయిన పిట్లంలో పోలీసులు ప్రజలకు గురువారం సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. తమ ఫోన్లకు వచ్చిన ఓటీపీలకు ఎవరికీ చెప్పవద్దని, ఏటీఎం వివరాలు వెల్లడించవద్దన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్, సిబ్బంది బుచ్చయ్య చారి, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటిలోగా 'గృహజ్యోతి' వివరాలివ్వాలి



ఎల్లారెడ్డి : గృహజ్యోతి పథకానికి సంబంధించి అర్హులు వారి వివరాలను ఈనెల 17లోగా అందించాలని ట్రాన్స్‌కో డీఈ గణేశ్ గురువారం తెలిపారు. ఎల్లారెడ్డిలో ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నామన్నారు. ఈనెల 17వ తేదీలోగా ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు వివరాలను ఇవ్వాలన్నారు.

ఆశ వర్కర్ల సమ్మె నోటీసు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఆశవర్కర్లు గురువారం మత్తమాల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్‌కు సమ్మె నోటీసు అందించారు. తమ సమస్యల పరిష్కారం కోసం భారత్ బంద్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుపై విచారణ



కామారెడ్డి రూరల్ : మండలం చిన్నమల్లారెడ్డిలో ప్రజావాణి దరఖాస్తుపై గురువారం ఎంపీవో మలహరి విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన గుండ్ల పల్లి బ్రహ్మానందం తన ప్లాట్‌ను కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో జీపీలో విచాణకు వెళ్లగా ఫిర్యాదు దారుడు అందుబాటులో లేకపోవడంతో రెండు రోజుల తర్వాత విచారణ చేపడుతామని పేర్కొన్నారు. ఆయన వెంట కార్యదర్శి మౌనిక ఉన్నారు.

రాజంపేటలో ఫిర్యాదుల బాక్స్ ప్రారంభం



రాజంపేట : కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట మండల కేంద్రంలో గురువారం మండల బీజేపీ అధ్యక్షులు గంగారెడ్డి, జనరల్ సెక్రెటరీ పిట్ల శీను, టౌన్ అధ్యక్షుడు గుర్రాల రాము ఆధ్వర్యంలో గ్రామంలో ఫిర్యాదుల బాక్సును ప్రారంభించారు. ఏ సమస్య అయినా పేపర్‌పై రాసి బాక్స్‌లో వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పందుల స్వామి, మనోహర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు రాజిరెడ్డి ,కమ్మరి నాగరాజు సాధుల ప్రవీణ్ తదితరులున్నారు.

డ్రైవర్ల అసోసియేషన్‌కు స్థలం ఇవ్వాలి



మద్నూర్(జుక్కల్) : మద్నూర్ మండల డ్రైవర్ల అసోసియేషన్ కార్యాలయం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని డ్రైవర్ల యూనియన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం వారు వినతిపత్రం అందించారు. మండలంలో 80 మంది సభ్యులు డ్రైవర్ అసోసియేషన్‌లో ఉన్నారని అసోసియేషన్ మండల అధ్యక్షుడు షేక్ మగ్దుమ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాగ్మారే దేవిదాస్, ప్రధాన కార్యదర్శి వడ్డె చందర్, సహాయ కార్యదర్శి మారడ్ నాగేశ్, కోశాధికారి అంగద్‌రావ్ పటేల్ పాల్గొన్నారు.



వజ్జపల్లి తండాలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



యాచారంలోని జగదాంబదేవి ఆలయం వద్ద అన్నదానం



క్యాసంపల్లిలో సేవాలాల్ చిత్రపటం వద్ద పూజలు

ఘనంగా సేవాలాల్ జయంతి

- సేవాలాల్ విగ్రహాలతో ఊరేగింపు
- భోగ్ భండార్, అన్నదానాలు

జిల్లావ్యాప్తంగా సేవాలాల్ జయంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. భారీ ఎత్తున ర్యాలీలు తీశారు. అన్నదానాలు చేశారు.



నడిమితండాలో సేవాలాల్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న గిరిజనులు



మాచారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న బంజారాలు



క్యాసంపల్లి తండాలో అన్నదానం



బాన్సువాడలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో..



కొత్తాబాది గ్రామంలో ఆలయం వద్ద పూజలు



లింగంపేటలో..



పిట్లంలో..



తాడ్వాయి మండలం సోమారం తండాలో..



జిల్లా కేంద్రంలో సేవాలాల్ జయంతి సందర్భంగా భోగ్ భండార్ నిర్వహిస్తున్న బంజార నాయకులు



నస్రుల్లాబాద్‌లో ర్యాలీ

తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్/బిచ్కుంద: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేశారని, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. గురువారం నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని అచ్చంపేట, బంజారా హిల్స్, తుంకిపల్లి తండా, ఎల్లారాం తండాల్లో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతికార్యక్రమాల్లో ఆయన మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్‌తో కలిసి పాల్గొన్నారు. గిరిజనుల దశ, దిశను మార్చేందుకు సేవాలాల్ మహరాజ్ జన్మించారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి కాలేదని ఆస్పత్రులలో వైద్యుల కొరత ఉందని అసెంబ్లీలో ప్రస్తావించానన్నారు. పుల్కల్‌లో మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షల చెక్ అందజేశారు. జయప్రదీప్, మల్లికార్జున్ తదితరులున్నారు.



తుంకిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

ప్రజాసేవ చేసిన వారికి గుర్తింపు

నిజాంసాగర్(జుక్కల్) : ప్రజాసేవ కోసం పాటు పడిన వారిని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తిస్తారని డీఎస్ఆర్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహమ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి, బూర్గుల్ జీపీ సర్పంచులు, వార్డు సభ్యులను డీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీఈవో మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి కృషి చేసిన నాయకులను ప్రజలు మర్చిపోలేరన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పుప్పాల లచ్చవ్వ, రాంచందర్, విఠల్, కొకరాజు, మనీశ్‌రెడ్డి, శ్రీనివాస్, సాయిలు అఫ్జల్ తదితరులున్నారు.



మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులను సన్మానిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ట్రాన్స్‌జెండర్లపై దాడులు సరికాదు



బాన్సువాడ : పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే అనుమానంతో నిజమైన ట్రాన్స్‌జెండర్లపై దాడులు చేస్తున్నారని, ఇది సరికాదని ట్రాన్స్‌జెండర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వప్న అన్నారు. గురువారం బాన్సువాడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. చిన్నపిల్లలు కనిపిస్తే ఆశీర్వాదమిస్తామే తప్ప తప్పులు చేయమన్నారు. బాన్సువాడలో సుమారు 30 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని, వారందరికీ ఆధార్‌కార్డులు, గుర్తింపు కార్డులున్నాయన్నారు. సమావేశంలో ట్రాన్స్‌జెండర్లు సరస్వతి, మున్ని, రస్మిక తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు రోడ్డు వేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుంచి బాలికల గురుకుల పాఠశాల వరకు అధ్వానంగా తయారైన రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. కొన్నేళ్ల క్రితం వేసిన ఈ రోడ్డు ధ్వంసమైందని మొరం వేస్తే కొట్టుకుపోతోందన్నారు. వాహనాలు స్లిప్ అయ్యి విద్యార్థులకు గాయాలవుతున్నాయన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే చొరవ చూపి తారు రోడ్డు వేయాలని కోరుతున్నారు.

ఆధ్యాత్మికం

భిక్కనూరుకు చేరిన అయోధ్య లడ్డూ ప్రసాదం



భిక్కనూరు : అయోధ్య రామాలయం ప్రసాదం లడ్డూ భిక్కనూరు మండల కేంద్రానికి గురువారం చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీ రామదండు కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇంటింటికీ రాములోరి ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

వీరభద్రస్వామి ఆలయంలో అగ్ని గుండాలు



ఎల్లారెడ్డి రూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణ శివారులోని వీరభద్ర స్వామి వారి ఆలయంలో గురువారం అగ్ని గుండాలను ఏర్పాటు చేశారు. ఆలయ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో అగ్ని గుండాలను ఏర్పాటు చేయగా భక్తులు వాటిలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంగమేశ్వరప్ప, చెన్న సతీష్, లక్ష్మణ్ తదితరులు న్నారు.

షబ్బీర్‌అలీ జన్మదిన వేడుకలు



భిక్కనూరులో షబ్బీర్‌అలీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



షబ్బీర్‌ను సన్మానిస్తున్న ఇంద్రకరణ్‌రెడ్డి, ఫణీందర్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు : మండల కేంద్రంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్‌అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో చౌరస్తా వద్ద భారీ కేక్‌ను కట్‌చేశారు. ర్యాలీగా ప్రభుత్వాస్పత్రికి వెళ్లి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీపీ గాలిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కిసాన్‌విభాగం ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, నేతలు లింబాద్రి, దయాకర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, అంకం రాజు, కూర్మ సిద్దయ్య, సాజీద్, గజ్జె సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారు మహ్మద్‌అలీ షబ్బీర్‌ను పీసీ సీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, అమెరికాలోని టెక్సాస్ ఎన్ఆర్ఐ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు బద్దం ఫణీందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు అనుకేత్‌రెడ్డి సన్మానించారు.

దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రోగులకు పండ్ల పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, స్వామి తదితరులున్నారు.

బాన్సువాడ : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బర్త్‌డేను బాన్సువాడ, బీర్కూర్‌లో ఘనంగా నిర్వహించారు. బాన్సువాడలో కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజ్ ఇంట్లో కేక్ కట్ చేసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీర్కూర్ కాంగ్రెస్ ఆఫీస్ వద్ద కేక్ కట్ చేశారు.

రాజంపేట : మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బర్త్‌డే సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. మండలం అధ్యక్షుడు యాదవరెడ్డి, కిసాన్‌సెల్ మండలం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : మండల వ్యాప్తంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బర్త్‌డే సందర్భంగా మండల కేంద్రంలో స్కూల్‌తండాలో సేవ కార్యక్రమాలను జెడ్పీ ఫ్లోర్‌లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

కామారెడ్డి పట్టణంలో..

కామారెడ్డి టౌన్ : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బర్త్‌డే సందర్భంగా సిరిసిల్లారోడ్‌లోని క్లాసిక్ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాజ్ ప్రారంభించారు. 336 మంది కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. భారీ కేక్ చేశారు. అన్నదానం చేశారు. కాంగ్రెస్ నాయకులు నయీం, గంపకృష్ణ, గోనేశ్రీనివాస్, పండ్లరాజు, బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, సందీప్ తదితరులున్నారు.

ఘనంగా పెద్దమ్మ పండుగ



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని తిమ్మోజివాడిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద మ్మ తల్లికి బోనాలను ఘనంగా ఊరేగించారు. ఈ భక్తులకు అన్నదానం చేశారు. ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పొన్నపెద్ద నర్సయ్య తదితరులున్నారు.

గండిమాసానిపేటలో బోనాలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండిమాసానిపేట గ్రామంలో బుధవారం రాత్రి బోనాల పండగను నిర్వహించారు. గ్రామంలోని రేణుక ఎల్లమ్మ అమ్మవారికి గ్రామస్తులు బోనాలతో శోభాయాత్ర నిర్వహించారు.

పుకార్లను నమ్మవద్దు



మాచారెడ్డి : కిడ్నాప్ ముఠాల గురించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని గజ్యా నాయక్ తండా చౌరస్తాలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి కొత్తవారు వస్తే విచారించకుండా దాడులు చేయడం సరైంది కాదన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారని ఎస్సై సూచించారు.

అన్నదానంలో రేరా చైర్మన్



కామారెడ్డి టౌన్ : రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ తన చిన్ననాటి స్నేహితులైన బాంబేక్లాత్ షోరూం యాజమాన్యం వీటి లాల్, రాజ్‌కుమార్‌ను గురువారం కలిశారు. అనంతరం సుభాష్‌రోడ్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజసేవలో రాణిస్తున్న వీటీలాల్, రాజ్‌కుమార్‌ను అభినందించారు.

సర్వాయి పాపన్న బాటలో నడవాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా జై గౌడ సంఘం ఉపాధ్యక్షులు పండరి గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జైగౌడ సంఘం ఆధ్వర్యంలో జై గౌడ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పండరి గౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి గౌడ్ మండల అధ్యక్షుడు విఠల్ గౌడ్ తదితరులున్నారు.



సంతోష్‌కుమార్, సదాశివనగర్ ఎంపీడీవో



రోజా, డిప్యూటీ తహసీల్దార్, భిక్కనూరు

బాధ్యతల స్వీకరణ

నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించారు. రాజంపేట సొసైటీ డైరెక్టర్ బాలయ్యను పాలకవర్గం సన్మానించింది.



నాగిరెడ్డి పేట ఎంపీడీవో పర్బన్నకు సన్మానం



డైరెక్టర్ ఆముద బాలయ్యను సన్మానిస్తున్న రాజంపేట సొసైటీ పాలకవర్గం

సంక్షిప్తం

రోడ్డు పనులు ప్రారంభం

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో గురువారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మల్లయ్యగారి ఆకాష్, తోట రాజు ప్రారంభించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రూ. 10 లక్షలు మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు సత్తయ్య, రామాగౌడ్ ఉన్నారు.

వెల్లుట్లలో సోషల్ ఆడిట్

ఎల్లారెడ్డి : మండలంలోని వెల్లుట్లలో గురువారం జీపీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. 2022–2023కు సంబంధించిన ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామసభ నిర్వహించారు. ఎంపీవో ప్రకాష్, ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

అధికారులకు సన్మానం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయికి కొత్తగా వచ్చిన తహసీల్దార్ రహీమొద్దీన్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకిటి వెంకట్‌రాంరెడ్డి, అంబీర్ శ్యాంరావు, ఆర్ఐ లక్ష్మన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సై సుధాకర్‌కు..

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం స్థానిక ఎస్సై సుధాకర్‌ను మహమ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. వెల్గనూర్ జీపీలో ఎస్సై సుధాకర్‌ను బీఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, ఆనంద్‌కుమార్ ఘనంగా సన్మానించారు.

ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు

కామారెడ్డి అర్బన్ : లయన్స్ విటీ ఠాకూర్ కంటి ఆస్పత్రి, బాంబే క్లాథ్ హౌస్ సహకారంతో ప్రతి ఆదివారం ఉదయం 9–30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కామారెడ్డి బాంబే క్లాథ్ హౌస్ వద్ద ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రతినిధి వీటీ రాజ్‌కుమార్ తెలిపారు.

హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రజలు హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలని కళాబృందం సభ్యుడు సాయిలు పేర్కొన్నారు. తాడ్వాయిలోని కరడ్‌పల్లి, కాలోజివాడి గ్రామాల్లో గురువారం జిల్లా ఏయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంలో శ్రీసాయి కళాబృందం ప్రదర్శనలిచ్చింది.

నర్సరీలలో ఔషధ, పూలమొక్కలు పెంచాలి

రాజంపేట : నర్సరీలలో ఔషధ, పూల మొక్కలు పెంచాలని పీడీ పద్మజారాణి అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలోని నర్సరీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీల్లో వంద శాతం మొక్కలు బతికేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ల సూచించారు.

గౌడ ఉద్యమ క్యాలెండర్ల ఆవిష్కరణ



బాన్సువాడ : జై గౌడ ఉద్యమ సంఘం క్యాలెండర్లను గురువారం బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైగౌడ ఉద్యమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్‌గౌడ్, జైగౌడ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాశ్ గౌడ్, సాయాగౌడ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.